RNI No. TEL/TEL/2018/76342




# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ బుధవారం 07-02-2024 సంపుటి : 01 సంచిక : 36 పేజీలు : 4 వెల : రూ 2-00

## సామాన్యులకు భారీ ఊరట..

### రూ.29 లకే కిలో బియ్యం.. అమ్మకాలు షురూ..!




న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 ,మార్కెట్‌లోకి వచ్చేసిన భారత్ రైస్.. రాయితీ ధరకు భారత్ రైస్ అందిస్తోంది కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం.. రూ.29కే కిలో బియ్యం చొప్పున విక్రయిస్తోంది.కర్తవ్యపథ్‌లో ఈ విక్రయాలు ప్రారంభించారు కేంద్రమంత్రి పీయూష్ గోయల్. దేశంలో బియ్యం ధరలు భారీగా పెరిగాయి. ధరల కట్టడికి కేంద్ర ప్రభుత్వం తక్కువ ధరకే భారత్ బ్రాండ్ రైస్ పేరుతో బియ్యాన్ని విక్రయిస్తోంది. భారత్ రైస్ పేరిట రూ.29కే కిలో సన్న బియ్యం నాఫెడ్, ఔఅఅఈ ద్వారా రిటైల్ కేంద్రాల్లో అమ్ముతుంది.అలాగే ఇ- కామర్స్ వేదికల్లోనూ భారత్ రైస్ అందుబాటులోకి తీసుకొచ్చింది కేంద్ర సర్కార్. 5 కిలోలు, 10 కిలోల బ్యాగుల్లో భారత్ బ్రాండ్ రైస్ విక్రయిస్తున్నారు. రిటైల్ మార్కెట్లో తొలి దశలో 5 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది..గత ఏడాదితో పోలిస్తే, బియ్యం రిటైల్ ధరలు 13.8 శాతం, హోల్‌సేల్ ధరలు 15.7 శాతం పెరిగాయి. నిత్యవసర సరుకుల ధరలు, ఆహార ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం నియంత్రించడానికి కేంద్రం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే సరసమైన ధరలకే బియ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.ఇప్పటికే.. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు కేంద్రం భారత్ బ్రాండ్‌తో తక్కువ ధరకు పిండి, పప్పులు, ఉల్లిపాయలు, టమోటాలను విక్రయించింది. ఇందులో భారత్ గోధుమ పిండిని గత ఏడాది నవంబర్ 6న కేంద్రం స్టార్ట్ చేసింది. ఈ-కామర్స్ వేదికల్లో భారత్ బ్రాండ్ విక్రయాలకు మంచి స్పందన వస్తుండగా.. భారత్ రైస్‌కు అదే స్థాయిలో ఆదరణ దొరుకుతుందని భావిస్తోంది?భారత్ రైస్‌తో సామాన్యులకు లాభం చేకూరనుంది.ఇటీవల కాలంల సన్న బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. సామాన్య కుటుంబాలకు అందనంతగా సన్న బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే 26 శాతం వరకు ధరలు పెరిగాయి. కొత్త బియ్యం తినలేక, పాత బియ్యం కొనలేక వినియోగదారులు కడుపు కట్టుకుని కూర్చునే పరిస్థితి కనిపిస్తోంది. వర్షాభావ పరిస్థితుల వల్ల వరి సాగు విస్తీర్ణం చాలా వరకు తగ్గిపోయింది. దీంతో మిల్లర్లు, రిటైల్ వ్యాపారులు కలిసి కొనుగోలుదారుల జేబులను గుల్ల చేస్తున్నారు.ప్రస్తుతం క్వింటా సన్న బియ్యం ధర రూ.6,500కు చేరింది. ఇదే అదనుగా భావించి పలువురు బ్రోకర్లు రైస్ మిల్లుల దగ్గర నుంచి కొన్న ధరకు అదనంగా కేజీకి 5 నుంచి 8 రూపాయలు బాదుతున్నారు. ఫలితంగా బహిరంగ మార్కెట్‌లో 25 కిలోల పాత బియ్యం బస్తా 15వందల రూపాయల పైమాటే. గతేడాది సన్న బియ్యం ధర క్వింటాకు రూ.3 వేల నుంచి రూ.3,500 వరకు ఉంది. అదే పాత బియ్యమైతే రూ. 4,200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు రూ. 6వేల నుంచి రూ. 6వేల 500 వరకు వెళ్లింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు అందుబాటు ధరలో బియ్యం అందించాలని భావించింది. దీంతో రూ.29లకే భారత్ రైస్‌ను ప్రవేశపెట్టింది.

## ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం విచారణ

### అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు తెలుసుకోనున్న సుప్రీం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం విచారణ ప్రారంభమైంది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. ఏడుగురు సభ్యులతో ధర్మాసనం ఏర్పాటయ్యింది. రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం విచారణ ఆరంభించింది. ఎస్సీ వర్గీకరణపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను రాష్ట్ర అడ్వేకేట్ జనరల్ ప్రస్తుతం వివరించారు. విచారణలో భాగంగా అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను రాజ్యాంగ ధర్మాసనం తెలుసుకోనుంది. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు రాజ్యాంగం అనుమతి స్తుందా లేదా అన్నది రాజ్యాంగ ధర్మాసనం తేల్చనుంది. వర్గీకరణకు రాష్ట్ర శాసనసభలు సిద్ధంగా ఉన్నాయా. రిజర్వేషన్లకు సంబంధించి అసమానతలను తొలగించడానికి ప్రభుత్వాలు తీసుకున్న చర్యలేంటి వంటి వివరాలను ధర్మాసనం తెలుసుకోనుంది. గతంలో ఏపీ కల్పించిన వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం విధితమే. అయితే వర్గీకరణకు సంబంధించి రాజ్యాంగ సవరణ చేయాలని ఉషా మెహ్రా కమిషన్ అభిప్రాయపడింది. ఉషా మెహ్రా కమిషన్ సిఫార్సులను కేంద్రం పరిగణనలోకి తీసుకోనుంది. ఎస్సీ వర్గీకరణపై కేంద్రం ఆధ్వర్యంలో కూడా ఇప్పటికే ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. కమిటీలో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, గిరిజన, సామజిక న్యాయ శాఖల కార్యదర్శులను సభ్యులుగా కేంద్రం నియమించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కమిటీ ఏర్పాటుకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

## బాల్క సుమన్ నోటికి అదుపు లేకుండా మాట్లాడితే నాలుక చీరేస్తాం



బాల్కొండ ఫిబ్రవరి 6 ( లోకం తీరు ) కెసిఆర్ గారి బానిసలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి పై విమర్శలు చేస్తున్నారు.ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్ర పునర్ నిర్మాణంలో నిమగ్నమై ముందుకు పోతుంటే దాన్ని జీర్ణించుకోలేని ఈ కల్వకుంట్ల మిడతల దండు వారి బానిసలచే తెలంగాణలో అలజ డి సృష్టించాలని చూస్తున్నారు. దొర గడీల దగ్గర ఎంగిలి మెతుకులకి ఆశపడి బ్రతికే బాల్క సుమన్, ఓడిపోయామన్న అక్కసుతో ప్రజా పాలనని అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచితంగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నాము అని తెలిపారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి కు బాల్క సుమన్ క్షమాపణ చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్ళు హామీల అమలుపై ఏనాడు మాట్లాడని మాజీ మంత్రి శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి , కేవలం దొర ఎప్పుడు బౌ అనమంటే అప్పుడు అనుకుంటూ బ్రతికాడు, స్వయాన గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉండి బాల్కొండ నియోజకవర్గనికి ఇండ్లు ఇప్పియ్యలేని అసమర్ధ మంత్రిగా మిగిలిపోయింది మీరు కాదా దళితులకి మూడెకరాల హామీ విషయంలో కానీ, దళిత బంధు విషయంలో కానీ ఏనాడు పల్లెత్తి మాట మాట్లాడని బాల్క సుమన్ ఇవాళ అధికారం పోయేసరికి బిఆర్ఎస్ నాయకులు రెండు నెలలకే పిచ్చి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారుఇలాగే అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడితే నాలుక చీరెస్తాము ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిట్యాల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసిఎల్ జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు జావిద్ బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రవీణ్,కపిల్, జక్క రాజలింగం, బాల్కొండ గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, సంతోష్ గౌడ్ బద్రి, కిసాన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్, బుపి, హలీం పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకారపాలకు అడ్డా....!


బడులు బెల్ట్ లు అయ్యాయి.


ప్రభుత్వ విద్యాసంస్థల సముదాయ ప్రాంగణాలలో మందుబాబుల చిందులు.

పోలీస్ స్టేషన్ పక్కనే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగ మారటం గమనార్హం.

ఆందోళన చెందుతున్న ఉపాధ్యాయలు,అధ్యాప కులు,ప్రజలు.

రాత్రివేళ నిఘా ఏర్పాటు చేయాలని పలువురు వెల్లడి.







బాన్సువాడ/కోటగిరి లోకం తీరు:-కోటగిరి మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రైమరీ,ఉన్నత పాఠశాల,కళాశాల,మండల విద్యా వనరుల కేంద్రం,పల్లె ప్రకృతి వనం ప్రాంగణంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారి బెల్టు షాపులుగా మారుతున్నాయి.రాత్రీ వేళ ఈ విద్యా సంస్థల సముదాయాల ఆవరణంలో మందుబాబులు మద్యం సేవించడానికి అనువు గా ఎంచుకొని విచ్చలవిడిగా మద్యం తాగి సీసాలను అక్కడ నే వదిలి వేయడం,మద్యం సీసాలను పగలగొట్టడం వంటి చేష్టలను చేస్తున్నారు.అలాగే ఈ సముదాయాల ప్రాంగణాల లో గుట్కాలు తిని ఉమ్మి వేసి నటువంటి దృశ్యాలు చూస్తే హీనాతి హీనంగా ఉన్నాయి. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ఈ ప్రభుత్వ విద్యా సంస్థల ప్రాంగణంలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగ మారటం గమనార్హం. పంచాయతీ అధికారులు, ప్రభుత్వ పాఠశాల,కళాశాల, ఎస్సీ,బీసీ సంక్షేమ బాలుర హాస్టల్,మండల విద్యా వనరుల కార్యాలయ యాజమాన్యం,పోలీసు వారు పట్టించుకోకపోవడంతో ఆకతాయిలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఆకతాయిలకు అడ్డా.కోటగిరి ప్రభుత్వ ప్రైమరీ, ఉన్నత పాఠశాల,కళాశాల, ఎస్సీ,బీసీ సంక్షేమ బాలుర హాస్టల్,మండల విద్యా వనరుల కార్యాలయాల ప్రాంగణాలలో సెలవు రోజుల్లో కొందరు పగటి సమయంలోనే చెడు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ ప్రభుత్వ సముదాయాలకు వెళ్ళే మేన్ గేటును గతంలో కొందరు ఆకతాయిలు విరగొట్టడంతో ఈ ప్రభుత్వ సముదాయాలకు వెళ్ళే ముఖ ద్వారం వద్ద ఉండాల్సిన మేన్ గేట్ లేక, అందులో వాచ్ మేన్ లేక పోవడం వంటి కారణాల వల్ల ఈ ప్రభుత్వ సముదాయాలలో ఆకతాయిల అరాచకాలకు నిలయంగా మారింది.మేన్ గేట్ ఏర్పాటు చేసి వాచ్ మేన్ నియమించాలి.ప్రభుత్వ ప్రైమరీ,ఉన్నత పాఠశాల,కళాశాల,బీసీ,ఎస్సీ బాలుర వసతి గృహం,మండల విద్యాశాఖ కార్యాలయం,పల్లె ప్రకృతి వనం వంటి ప్రభుత్వ సముదాయంలో వేలాది మంది విద్యార్థులు,వందలాదిమంది ఉపాధ్యాయులు,పదుల సంఖ్యలో అధ్యాపకులు వారి వారి విధి నిర్వహణలు నిర్వహిస్తారు.ఒకే చోట ఏర్పాటు చేసినటువంటి ఈ ఆరు ప్రభుత్వ కార్యాలయాల కు ఒక వాచ్మేన్ గాని గ్రామ పంచాయతీ సిబ్బంది గానీ లేకపోవడంతో ఈ సముదా యం అసాంఘిక కార్యకలాపా లకు అడ్డాగా తయారైంది. సాయంత్రం వేళ గ్రామానికి చెందిన ప్రజలు పల్లె ప్రకృతి వనంలో సేద తీరడానికి వచ్చినప్పుడు మందు సీసాలు,పారేసిన గుట్కా, సిగరెట్ ప్యాకెట్లు విద్యాలయాల ప్రాంగణాలలో దర్శనం ఇవ్వడంపై పలువురు ముక్కున వేలేసుకుంటున్నా రు.ప్రభుత్వ విద్యా సముదా యాల ముఖ ద్వారాన మెయిన్ గేట్ ను ఏర్పాటు చేసి ఒక వాచ్మేన్ గానీ గ్రామపంచాయతీ సిబ్బందితో రాత్రివేళ నిఘాను ఏర్పాటు చేస్తే ఇలాంటివి జరగ కుండా ఉంటాయని స్థానికులు కోరుతున్నారు.ఆయా విద్యా సంస్థల అధికారులు,స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీస్ శాఖ వారు స్పందించి ఇలాంటి ఆకృత్యాలు మరో మారు దర్శనమివ్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్





నిజామాబాద్, ఫిబ్రవరి 06(లోకంతీరు) : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం సందర్శించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ మేరకు కలెక్టర్ వరుసగా రెండవ రోజైన మంగళవారం సైతం ఈవీఎం గోడౌన్ ను సందర్శించి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్ల పనితీరు పరిశీలన కోసం ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్లు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చతప్పకుండాపాటించాలని,ఈవీఎంలు,బ్యాలెట్‌యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.





# సంపాదకీయం


బుధవారం 07-02-2024

## క్యాంపులకు కేరాఫ్ అడ్రస్

క్యాంపు రాజకీయాలకు హైదరాబాద్? వేదికగా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఏదైనా రాజకీయ అనిశ్చితి ఏర్పడితే ఏఐసీసీ హైదరాబాద్?ను సురక్షిత ప్రాంతంగా ఎంచుకుంటుంది. ఆదివారం సాయంత్రం ఝార్ఖండ్ ఎమ్మెల్యేలు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రాంచీకి వెళ్లగానే, బిహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నగరానికి తరలించింది.గతంలో (1984 ఆగస్టు) ఎన్టి రామారావు గుండె చికిత్స కోసం అమెరికా వెళ్ళగా కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను గద్దె దించి నాదెండ్ల భాస్కర్ రావును ముఖ్యమంత్రిని చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని పొడిచి చంపిన ఉదంతం తెలిసిందే. ఆ జుగుప్సాకరమైన ఉదంతం అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రామ్ లాల్ మహాశయుని దర్శకత్వం లో జరిగింది. ఆ తర్వాత సంభవించిన పరిణామాల్లో ఎన్‌టిఆర్ తన పార్టీ శాసన సభ్యులను కర్నాటకకు తీసుకెళ్లి అక్కడి రిసార్టుల్లో దాచి ఉంచడమూ ఎరుకే. కేంద్రంలోని పాలక పక్షాల బాహాటమైన వెన్నుదన్నుతో రాష్ట్రాల్లో ప్రజల తీర్పుకి పట్టపగలే తూట్లు పొడిచే నిర్వాకం మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో అధికార శివసేనను చీల్చి శాసన సభ్యులను గుజరాత్‌కు, అసోమ్‌కు తీసుకుపోయి దాచిపెట్టిన సందర్భంలో మరింత రక్తి గట్టింది. ఇప్పుడు ఇదే రిసార్ట్ రాజకీయం జార్ఖండ్, బీహార్‌లలో చోటు చేసుకొన్నది. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ 8 ఎకరాల భూమిని తన పేరిట అక్రమంగా బదలాయింప జేసుకొన్నాడన్న ఆరోపణపై దర్యాప్తు చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ (ఇడి) ఆయనను పెట్టిన ముప్పుతిప్పలు కళ్ళ ముందున్నవే. చివరికి ఆయన రాజీనామా చేసేలా చేసి అరెస్టు చేసేంత వరకు నిద్రపోలేదు. హేమంత్ రాజీనామా తర్వాత అధికార కూటమి అసెంబ్లీలో స్పష్టమైన మెజారిటీ కలిగినప్పటికీ చంపయ్ సోరెన్ చేత ప్రమాణ స్వీకారం చేయించడానికి గవర్నర్ ఒక రోజు ఆలస్యం చేశారు. దానితో పాలక కూటమి బలపరీక్ష జరిగే వరకు తన ఎంఎల్‌ఎలను హైదరాబాద్‌లో దాచి ఉంచక తప్పలేదు. బీహార్‌లో నితీశ్ కుమార్ మళ్ళీ మరొక్కసారి రాజకీయ విధేయతను మార్చుకొని మహాఘట్‌బంధన్ నుంచి ఎన్‌డిఎ కూటమికి ఫిరాయించిన పిమ్మట వెనువెంటనే ఆయన చేత తిరిగి ప్రమాణ స్వీకారం చేయించి ఆయన కొత్త ప్రభుత్వ బలపరీక్ష తేదీని దూరం దూరం జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ఆర్‌జెడి కూటమిలోని కాంగ్రెస్ శాసన సభ్యులను కాపాడుకోడం కోసం హైదరాబాద్ రిసార్టుల్లో ఉంచారు. ప్రజల తీర్పును జుట్టు పట్టుకొని రిసార్టులకు ఈడ్చే ఈ దౌర్భాగ్యం కూడా భారత స్వాతంత్ర్య శతాబ్ది 2047 వరకూ కొనసాగి వికసిత్ భారత్ అంటే అదేనని ఇల్లెక్కి చాటడం ఖాయమనిపిస్తున్నది. లేక పాకిస్తాన్‌లో ఎన్నికల సందర్భంగా ఇమ్రాన్ ఖాన్ మద్దతుదార్లను సైన్యం ఆదేశాలతో పోలీసులే హింసలకు గురిచేస్తున్న మాదిరిగా మన దేశంలో కూడా అప్పటి కేంద్ర పాలక పక్షం గవర్నర్ల ద్వారా ముఖ్యమంత్రులను మార్పించే విధానం శాసనబద్ధం అవుతుందేమో!హేమంత్ సోరెన్ అన్నట్టు పార్లమెంటు సభ్యులను, రాష్ట్రపతులను సైతం ఇడి చేత అరెస్టు చేయించే రోజులు దాపురిస్తాయేమో, ప్రజాస్వామ్య భవనాన్ని కూల్చడం ప్రారంభించిన తర్వాత అది ఒక చోట ఆగుతుందా? జార్ఖండ్ అసెంబ్లీలో సోమవారం నాడు జరిగిన విశ్వాస పరీక్షలో కొత్త ముఖ్యమంత్రి పంచయ్ సోరెన్ ప్రభుత్వానికి అనుకూలంగా 47 మంది, వ్యతిరేకంగా 29 మంది శాసన సభ్యులు ఓటు వేశారు. ఒక ఇండిపెండెంటు సభ్యుడు ఓటింగ్‌లో పాల్గొన లేదు. మొత్తం శాసన సభ బలం 81. బలపరీక్ష ఘట్టం పాలక కూటమికి హేమంత్ సోరెన్ పట్ల గల విధేయతను చాటింది. ముఖ్యమంత్రి చంపయ్ విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చేసిన ప్రసంగాన్ని 'హేమంత్ సోరెన్ తమకు దన్నుగా ఉంటే చాలు ధైర్యంగా ముందుకు పోతాం అని, హేమంత్ ప్రభుత్వం రెండో భాగానికి నాయకత్వం వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రాన్ని అస్థిర పరచాలనే కుట్రను తమ ఐక్యత భగ్నం చేసిందని పంచయ్ సోరెన్ లీ లో ప్రకటించారు. తనపై ఆరోపణలను రుజువు చేస్తే జార్ఖండ్‌ను విడిచిపెడతానని మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సవాలు చేశారు. రాజ్ భవన్ ప్రోద్బలంతోనే ఒక ముఖ్యమంత్రిని ఇలా అరెస్టు చేశారని, గిరిజనులను బిజెపి అంటరానివారుగా చూస్తున్నదని డా. అంబేడ్కర్ మాదిరిగానే వారు బుద్ధిజాన్ని స్వీకరించక తప్పనిస్థితి తల ఎత్తుతున్నదని కూడా అభిప్రాయపడ్డారు. జార్ఖండ్ అసెంబ్లీకి ఎన్నికలు ఈ సంవత్సరాంతంలోగా జరగవలసి ఉంది. ఈ కొద్ది కాలానికే ముఖ్యమంత్రిని బలవంతంగా దింపి అరెస్టు ద్వారా అప్రతిష్ఠపాలు చేయడంలో కేంద్ర పాలకుల కుట్రే కనిపిస్తున్నదన్న విమర్శ తోసిపుచ్చదగినదిగా కనిపించడం లేదు. ఢిల్లీ నుంచి రాంచీ వరకు హేమంత్ సోరెన్‌ను ఇడి వేటాడి, వెంటాడిన తీరు సమంజసం అనిపించడం లేదు. ఘోరమైన ఆర్థిక నేరాలకు పాల్పడిన వారు బిజెపిలో చేరి సురక్షితంగా ఉండగలుగుతున్న ఉదంతాలున్నాయి.


## ఇంతకీ నిరుద్యోగుల పరిస్థితి గట్టెక్కేనా..?





### డా.పోలం సైదులు ముదిరాజ్, యం.ఎ.,బి.ఇడి,పి.హెచ్‌డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి (లోకం తీరు, ఫిబ్రవరి 6)తెలంగాణరాష్ట్రంలో నిరుద్యోగవ్యవస్థ గురించి,వారి పరిస్థితుల గురించి ప్రత్యేకంగా వర్ణించాల్సిన అవసరం లేదు.ఎందుకంటే వారి గురించి ప్రస్తావించాలంటే "వ్రాస్తే రామాయణం – చెబితే మహాభారతమంతా" ఉంటుందటం లో ఎలాంటి అతిశయోక్తిలేదు.సరిగ్గా చెప్పాలంటే 2009 సంవత్సరం నుండి అలాగే దాని కంటే ముందు డిగ్రీలు,పీజీలు, పిహెచ్డీలు చేసిన,చేస్తున్నవారి పరిస్థితుల గురించి పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఆ సమయంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, అందులో నిరుద్యోగులు,విద్యార్థులపాత్ర గురించి చర్చించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నది.ఉవ్వెత్తున జరిగిన స్వరాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులపాత్ర కీలకమన్నా విషయం అందరికీ తెలిసిందే.ప్రత్యేక రాష్ట్రసాధనలో భాగంగా జరిగిన నాటికీయపరిణామాలలో జరిగిన సంఘటనల అనుసారంగా ఉద్యమాన్ని ముందుకు నడిపించింది. అప్పటి విద్యార్థులేనన్నది ముమ్మాటికి వాస్తవం.ఎట్టకేలకు 2014 జూన్ 2న ప్రత్యేకరాష్ట్రం ఆవిర్భవించాక ఎన్నో ఆశలతో ఎదురుచూసిన నిరుద్యోగలోకానికి వారి ఆశలు ఎండమావిగామిగిలిపోయాయి దశాబ్దకాలపాలనలో మొదటగా "ఇల్లు చక్కపెట్టాలంటే కొంత సమయం వేచి ఉండాలన్నారు'' తర్వాత కమిటీలు, కమిషన్లు,సర్వేలు ,విశ్లేషణలు,సమీక్షలంటూ మరికొంతకాలాన్ని గడిపారు.తర్వాత పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అరకొరా నియామకాలు చేపట్టిన తప్పుడుప్రశ్నాపత్రాలులీకేజీలు,గుట్టురట్టు,కేసులు,కోర్టులు అంటూ జరిగినతతంగం అందరికీ తెలిసిందే.అంతెందుకు మొన్నటి గ్రూప్స్ పరిస్థితి గత ప్రభుత్వ హయాంలో 503 గ్రూపు–1 పోస్టుల భర్తీకోసం ఏప్రిల్ 28,2022న నోటిఫికేషన్ జారీచేశారు.ఈ పోస్టులకోసం సుమారు 3.80 లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు.మొదటిసారి నిర్వహించిన పరీక్షను పేపర్ లీకేజీ కావడంతో రద్దుచేశారు. రెండోసారి పరీక్ష నిర్వహించి,తుది 'కీ' కూడా విడుదల చేశారు.అయితే కొంతమంది అభ్యర్థులు పరీక్షనిర్వహణలో లోపాలు ఉన్నాయని,అధికారులు పొరపాట్లుచేశారని కోర్టులో కేసువేశారు.ముఖ్యంగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టు బయోమెట్రిక్ హాజరువిధానాన్ని అమలుపరచలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.విచారణ అనంతరం పరీక్షను రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది.దీనిపై టీఎ?సపీఎస్సీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.కేసు విచారణకు రావాల్సిఉంది.అలాగే సుమారు 8,039 గ్రూపు–4 పోస్టులకోసం ఇప్పటికే పరీక్షలు నిర్వహించి,తుది కీ కూడా ప్రకటించారు.ఫలితాలు విడుదల చేయాల్సి ఉంది.మహిళా రిజర్వేషన్‌పై కోర్టులో కేసు కొనసాగుతోంది.తుదితీర్పు రాకపోవడంతో వీటి ఫలితాలపై సందిగ్ధత నెలకొంది.783 గ్రూపు–2 పోస్టుల భర్తీ కోసం సుమారు 5.51 లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.మొదట నిర్ణయించిన ప్రకారం గత ఏడాది ఆగస్టు 29,30 తేదీల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉంది.పేపర్ లీకేజీ వ్యవహారం బయటపడడంతో వాయిదావేశారు.తిరిగి నవంబరు 2,3 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించారు.అయితే అభ్యర్థుల ఆందోళనతో వాయిదా వేశారు. తర్వాత గ్రూపు–2 పోస్టులకు పరీక్షను షెడ్యూల్ ప్రకారం జనవరి 6,7తేదీల్లోజరగాల్సిఉంది.అప్పటికి కొత్త కమిషన్ ఏర్పాటు కాకపోవడంతో వాయిదా వేశారు.తాజాగా షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంది.అలాగే గ్రూపు–3 పోస్టుల పరీక్షతేదీలు కూడా ప్రకటించాల్సి ఉంది.సుమారు 1,363 గ్రూపు–3 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేస్తే 5.8 లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటే ఇంకా హాస్టల్ వార్డెన్,డీఎస్సీ వంటి ఉద్యోగాలకు సైతం మరికొంతమంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారు.ఇవియేగాకుండా ఇతర పోస్టుల విషయంలోనూ టీఎ?సపీఎస్సీ అధికారులు తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ఇందులో ప్రధానంగా లైబ్రేరియన్లు (71),డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు (18),ఇంటర్మీడియట్ జూనియర్ లెక్చరర్లు (1392),అసిస్టెంట్ ఇంజనీర్లు (833),వెటర్నరీ సర్జన్లు (185),టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ (175),ఉద్యాన అధికారులు (22),అకౌంట్స్ ఆఫీసర్లు,పాలిటెక్నిక్ లెక్చరర్లు,ఏఎంవీఐ,వ్యవసాయ అధికారులు, గురుకుల అధ్యాపకుల వంటి పోస్టులకు పరీక్షలు పూర్తిచేశారు.వీటి ఫలితాలను ప్రకటించాల్సి ఉంది.విశ్వవిద్యాలయ నియామకాల గురించి ఊసే లేకపోవడమనేది జగమెరిగిన నగ్నసత్యం. అంటే ఉద్యమకాలంతో కలిపి ఒకటిన్నర,రెండుదశాబ్దాల కాలంనుండి ఎలాంటి నియామకాలు జరగకపోవడం వలన అప్పటినుండి అర్హతసాధించి కొలువులకై వేచిచూసే నిరుద్యోగుల పరిస్థితి ఊహించడానికి కష్టమన్నది వాస్తవం.ఈ పది,పదిహేను సంవత్సరాలకాలంలో సైతం సిబ్బంది లేకున్నా డిగ్రీల పట్టాలను పొందిన మరెందరో నిరుద్యోగయువతఉద్యోగాలకు సన్నద్ధమవుతూనే ఉన్నారు.తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా,ఉద్యోగరంగాలలో అత్యంత అణిచివేతకు గురైందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఈ పదేళ్ల కాలంలో ఎంతోమంది నిరుద్యోగులు..!ఉన్నత చదువులు చదివినవారు సైతం ఆర్థిక సమస్యలు,తల్లిదండ్రులకు భారంకాలేక 40ఏళ్ళు దాటిన పెళ్లిళ్లుగాక విభిన్న కారణాలతో మానసిక ఆందోళనలకు గురై సూసైడ్ నోట్స్ వ్రాసి ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు అందరికీ తెలిసినవే.ఏదైతేనేమీ మొన్నటి సాధారణ ఎన్నికలలో ప్రతిపక్ష, పార్టీలు,ప్రజాపక్షాలు,విద్యావంతులు,విద్యావ్యవస్థ ఎంత నిర్వీర్యమైందో తెలియజేసిప్రభుత్వంమార్పుకు పనిచేశారు.అందులో విద్యార్థులు, నిరుద్యోగలోకం గట్టి మద్దతునిచ్చి ఎట్టకేలకు ప్రభుత్వాన్నిమార్చి రేవంత్ రెడ్డి చేతిలో పెట్టారు.పలు వేదికలలో విద్యావ్యవస్థ గురించి ఘాటుగానే స్పందించిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన తర్వాత విద్యాశాఖమంత్రి పదవిని ఎవరికి కేటాయించకుండా తనవద్దనే పెట్టుకొని ప్రత్యేకదృష్టి కేంద్రీకరించి సమీక్షలు నిర్వహిస్తూ పలు కీలకనిర్ణయాలుతీసుకుంటున్నట్లుతెలుస్తుంది.అందులోభాగంగానే గత ప్రభుత్వంనియమించిన టిఎస్పిఎస్సిలో భారీగా అవకతవకులు జరిగినట్లు ఆరోపణలురావడంతో వారిని తొలగించి నూతనంగా సభ్యులను నియమించి మాజీ డిజీపీ మహేందర్రెడ్డి చేతిలో పెట్టారు.అలాగే గతప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ కు అదనంగా మరిన్ని పోస్టులుకలిపి మెగా డీఎస్సీ ప్రకటిస్తామని,గతంలో దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులు మరలా చేసుకోవాల్సిన అవసరంలేదని ప్రకటించడం గమనార్హం.ఈ మధ్య ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 7094 స్టాఫ్ నర్సుల నియామకపత్రాల అందజేసే కార్యక్రమంలో మాట్లాడుతూ ఇంకా అదనంగా 15000 పోలీస్ కానిస్టేబుల్ సిబ్బందికి సంబంధించిన నోటిఫికేషన్ వేస్తామని,ఏడాదిలోపు ఎన్నికలముందు హామీనిచ్చినట్లు రెండులక్షల కొలువులు భర్తీచేస్తామని చెప్పడం నిరుద్యోగులలో కొంత మనోధైర్యాన్ని కలిగించిందని చెప్పవచ్చు.అంతా బాగానే ఉన్నది.కానీ..?అసలైన సమస్య ఇక్కడే పొంచిఉన్నది.గతంలో ఏఒక్క ఉద్యోగ నియామక పరీక్ష సజావుగా జరగకుండా కోర్టు మెట్లు ఎక్కి తీర్పుకు ఎదురుచూడడం జరిగింది.అలాగే గత ప్రభుత్వం 317 జీవో ద్వారా ఉమ్మడి 10జిల్లాలను 33 జిల్లాలు గాచేసి రాష్ట్రంలోని ఉద్యోగుల స్థానచలనాలకు గురిచేసింది.భార్యభర్తలు ఇద్దరు ఉద్యోగస్తులైనవారు వివిధ దూరప్రాంతాలకు వెళ్లాల్సిరావడంతో కోర్టుమెట్లెక్కగానే అధికాస్త పెండింగ్ లో పడింది.అలాగే రాష్ట్రంలో ప్రభుత్వఉద్యోగులకు ప్రమోషన్లు ఊసే లేకుండా పోయింది.విశ్వవిద్యాలయంలోని బోధనసిబ్బంది నియామకానికి సంబంధించిన ప్రతిపాదనప్రక్రియలో కొంత గందరగోళం ఉన్నది. వీటన్నింటిని సరిచేస్తూ విద్యా,ఉద్యోగ వ్యవస్థను ప్రక్షాళనగావించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.ప్రస్తుత సమాజంలో ఏదైనా చేతికొచ్చినప్పుడే..!జరిగిందనుకోవాలి.ప్రత్యేకంగా ప్రభుత్వంలో ఉన్న రాజకీయనాయకుల మాటలను అసలు నమ్మేప్రసక్తే ఉండదు."కర్ణుడి చావుకి అనేక కారణాలన్నట్లు" జరగకపోవడానికి సైతం సవాలక్ష కారణాలను చూపడం జరుగుతుంది.గత ప్రభుత్వంలో ఎన్నికలు (సాధారణ,మధ్యంతర,లోకసభ,రాజ్యసభ,శాసనమండలి,స్థానిక సంస్థలు ఎన్నికలు) వచ్చినప్పుడల్లా ప్రచారంలోభాగంగా ఎన్నో హామీలను ఇచ్చినప్పటికీ ఎన్నికలు ముగిసినతర్వాత కార్యరూపం దాల్చలేదు.ఇక్కడ పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన సంఘటన నెలకొంటుంది.ఎన్నికల మధ్య కొంత సమయం ఉన్నట్లుగా ఒక ఎన్నిక మగిశాక ఉద్యోగఖాళీలనుగుర్తించడానికికమిటీలను నియమించడం,మరొక ఎన్నికను ముందు నోటిఫికేషన్ వేయడం,ఎన్నిక తర్వాత ఏదోఒక కారణంచేత కోర్టు పరిధిలోకి వెళ్లడం,మరో ఏదైనా ఎన్నిక వస్తే ఆ కోర్టు సమస్యపరిష్కారమై పరీక్షలునిర్వహించడం ,దానితర్వాత ప్రశ్నపత్రాలలో తప్పులు,లీకేజీలు కారణాలతో మరల కోర్టుకెళ్లడం ఒక్కొక్కసారి ఎన్నికలకోడ్ అడ్డుపడటం చివరికి గతప్రభుత్వం కొన్ని ఉద్యోగాన్నియామక పోటీపరీక్షలు నిర్వహించినప్పటికి ఫలితాల విడుదలకు అలాగే మరికొన్ని పరీక్షలకు నోటిఫికేషన్ వేసి పరీక్షతేదీలు ఖరారుచేసినప్పటికీ మొన్నటి సాధారణఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు కోడ్ వచ్చి ఆగిపోవడం అందరికీ సుపరిచితమే.ఈ ప్రభుత్వంలో సైతం ప్రస్తుతం లోకసభ ఎన్నికలు..!జరగనున్నాయి.దానికోసం పలుపార్టీలు అంతర్గతంగా ప్రచారాలను మొదలుపెట్టారు.దానితర్వాత శాసనమండలి,స్థానికసంస్థల ఎన్నికల పర్వం రాబోతుంది.ఈ ప్రభుత్వం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగుల గతప్రభుత్వపు తప్పిదాలను పునరావృతం చేయకుండా,ఇచ్చిన హామీప్రకారం మాటనిలుపుకొని ప్రజాపాలనకు ఖచ్చితమైన నిర్వచనం చూపుతూ,కార్యరూపం దాల్చి నిరుద్యోగ నిర్మూలనకు పాటుపడుతూ రాష్ట్రాభివృద్ధివైపు అడుగులు వేసి ప్రజామన్ననలు పొందాలని ఆశిద్దాం.

## బాల్కొండ రెవెన్యూ ఆఫీసులో రికార్డుల తనిఖీ





వివాదాస్పద స్థలాలపై ఆర్డీవో ఆరా బాల్కొండ నియోజకవర్గం ఫిబ్రవరి 6( లోకం తీరు న్యూస్) నిజామాబాద్ జిల్లా బాల్కొండ తాసిల్దార్ కార్యాలయాన్ని మరియు రికార్డులను తనిఖీ చేసిన ఆర్మూర్ ఆర్డీవో. గత కొంతకాలంగా వివాదాస్పద స్థలాలపై తహసీల్ కార్యాలయ రికార్డులను తనిఖీ చేసారు. అలాగే పద్మ శాలి కులస్తులు సర్వే నంబరు 1181 బాల్కొండ శివారులో గల భూమికి సంబంధిన సమస్యను ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్ళారు. మండలంలో గల ప్రభుత్వ భూములను కాపాడవ లసింధిగా అధికారులను అదేశించినారు మరియు ప్రభుత్వ భూమి సర్వే నంబరు 1333 ను కొలిచి హద్దులు నిర్నహించడానికి జిల్లా కలెక్టర్, నిజామా బాద్ నుండి 4 సర్వేయర్లను డిప్యుట్ చేసినారని తెలిపినారు. బాల్కొండ తాసీల్దార్ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బంది ఉన్నారు.

## నేడు నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం.



బాన్సువాడ/కోటగిరి ఫిబ్రవరి 6 (లోకం తీరు):– బాన్సువాడ మండల పరిధిలోని కొల్లూర్ రోడ్,సోమేశ్వరం చౌరస్తాలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్లో నందు మాజీ మంత్రి,మాజీ శాసన సభాపతి బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఉదయం 10 గం.లకు బాన్సువాడ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కోట గిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏజాజ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అలాగే బాన్సువాడ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి పాల్గొంటారని ఆయన అన్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఇటీవల 5 సం.ల పదవి బాధ్యతలు ముగించుకొన్న బాన్సువాడ నియోజక వర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్లు,ఉప సర్పంచ్లకు పోచారం శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కోటగిరి,పోతంగల్ మండలాల ప్రజా ప్రతినిధులు,సీనియర్ కార్యకర్తలు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## సేవలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి..



నిజామాబాద్ ,ఫిబ్రవరి 06(లోకం తీరు) :సేవలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా ప్రకటించాలని నిజామాబాద్ అల్ ఇండియా బంజారా సేవ సంఘ యువజన( విభాగం )జిల్లా అధ్యక్షులు ధారావత్ గోపాల్ నాయక్ కోరారు. బంజారుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15 నాడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించా లని అయన పేర్కొన్నారు

## జడ్పిహెచ్ఎస్ కారేగాంలో గోరుముద్ద కార్యక్రమం.

బాన్సువాడ/కోటగిరి ఫిబ్రవరి 6 (లోకం తీరు):–బాన్సువాడ నియోజక వర్గం పోతంగల్ మండలం కారేగాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆచన్ పల్లి శాఖ వారు 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం అల్పాహారం అందజేశారు.పదవ తరగతి విద్యార్థులకు 40 రోజుల పాటు జరిగే ప్రత్యేక తరగతులకు గోరు ముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పండ్లు, బిస్కెట్స్,మజా డ్రింక్స్ తో పాటు పలు రకాల స్నాక్స్ ఇచ్చి విద్యార్థులకు చదువులో ప్రోత్సహించడానికి ఈ గోరుముద్ద కార్యక్రమాన్ని చేపడుతున్నామని లయన్స్ క్లబ్ ఆచన్ పల్లి శాఖ వారు తెలిపారు.ఈ గోరుముద్ద కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆచన్ పల్లి రీజనల్ చైర్మన్ శివ నాగేశ్వర రావు,పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వై.దుర్గారావు,లయన్స్ క్లబ్ ప్రతినిధులు చక్రవర్తి, వెంకటేశ్వర రావు,రామకృష్ణ, గాంధీ ,శ్రీనివాస రాజు,హరిబాబు ,కోటేశ్వర రావు పాల్గొన్నారు



## లోక్‌సభలో డీఎంకే వర్సెస్ బీజేపీ.. ఎంపీ బాలు వ్యాఖ్యలపై నిరసన



న్యూఢిల్లీ: డీఎంకే ఎంపీ టీఆర్ బాలుఇవాళ లోక్‌సభలో అనుచిత వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి మురుగన్ అసమర్థ ఎంపీ అని వ్యాఖ్యానించారు. తమిళనాడు వరదలకు సంబంధించిన ప్రశ్నపై చర్చ జరుగుతున్న సమయంలో ఎంపీ టీఆర్ బాలు మాట్లాడారు. అయితే ఆయన వేసిన సప్లమెంటరీ ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి నిరాకరించింది. ఆ సమయంలో కేంద్ర మంత్రి మురుగన్ మాట్లాడుతూ సంబంధం లేని ప్రశ్న వేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందిమంత్రికి క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది. అయినా కానీ బాలూ తన వ్యాఖ్యలను ఉపసంహరించలేదు. దళిత మంత్రిని అవమానించినట్లు బీజేపీ ఆరోపించింది. చివరకు స్పీకర్ ఓం బిర్లా ఆ వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలగించారు. డీఎంకేతో పాటు కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు.ఎంపీ బాలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నేతలు సభలో నినాదాలు చేశారు. మంత్రి ప్రహ్లాద్ జోషితో పాటు అర్జున్ రామ్ మేఘ్వాల్, ఇతర మంత్రులు కూడా నిరసన వ్యక్తం చేశారు. మంత్రి మురుగన్ ఓ దళితుడు అని, బాలు వ్యాఖ్యలు యావత్ దళిత సంఘాన్ని అవమానించినట్లు అవుతుందన్నారు.

## ఈవీఎంల గోల్‌మాల్‌లో ప్రధాని హస్తం ఉన్నట్లుంది: అధీర్ రంజన్ చౌదరి

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ పార్లమెంటులో చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ లోక్‌సభపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి విమర్శలు గుప్పించారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు వస్తాయని ప్రధాని అంత కచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నారని ప్రశ్నించారు. అంత పక్కాగా చెప్పగలుగుతున్నారంటే ఈవీఎంల గోల్‌మాల్‌లో ప్రధాని హస్తం ఉన్నట్లు కనిపిస్తోందని అధీర్ అనుమానం వ్యక్తం చేశారు.'ఇప్పటివరకు ఈవీఎంల గోల్‌మాల్‌పై మాకు కచ్చితమైన సమాచారం లేదు. కానీ వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఎన్ని సీట్లు వస్తాయో ప్రధాని అంత పక్కాగా చెప్పడం చూస్తుంటే ఈవీఎంలలో ఏవో రహస్యాలు దాగి ఉన్నాయనిపిస్తోంది.కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేసినందు వల్లే బీజేపీకి 370 సీట్లు వస్తాయని వాళ్లు ప్రచారానికి చూపించాలనుకుంటున్నారు. ఒక వ్యవస్థ తర్వాత మరొక వ్యవస్థను బీజేపీ కబ్జా చేసింది. ఈ దేశంలో ఎన్నికలను కూడా ఒక తమాషా తయారు చేశారన్న భావన కలుగుతోంది' అని అధీర్ అన్నారు.



## 31 వేల మందికి లేఆఫ్

ముంబై, ఫిబ్రవరి 6, కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా మొదలైన లేఆఫ్‌ల పర్వం ఇంకా కొనసాగుతోంది. చిన్నా, పెద్ద కంపెనీలు అన్న తేడా లేకుండా గతేడాది భారీగా ఉద్యోగులను తొలగించాయి. 2023 మొత్తం లే ఆఫ్‌లతో ఉక్కిరి బిక్కిరి అయిన టెకీలకు? ఈ ఏడాది కూడా కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. గతేడాది 2 లక్షల 40 వేల ఉద్యోగాలు ఊడిపోయాయి. ఈ ఏడాది జనవరిలో ఇప్పటికే 30 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఫిబ్రవరి 3 వరకు 122 టెక్ కంపెనీలు 31,751 మంది ఉద్యోగులను ఇళ్లకు సాగనంపాయి.ఈ ఏడాది ఇప్పటి వరకు?. ప్రముఖ వీడియో కమ్యూనికేషన్ యాప్ జూమ్ 150 మందిని తొలగించింది. క్లౌడ్ సాఫ్ట్‌వేర్ వెండర్ ఓక్టా 400 మందికి ఉద్వాసన పలికింది. ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వే పేపాల్ ఏకంగా 2,500 మందిని తొలగించింది. ఐరోబో 350, సేల్స్ ఫోర్స్ 700, స్విగ్గీ 300-400, ఈబే 1000 ఉద్యోగాలను తొలగించాయి. ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీ గూగుల్ సైతం? డిసెంబర్-జనవరి మధ్య వెయ్యి మందిని తొలగించింది.ఆర్థిక మాంద్యం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో? గత రెండేళ్లుగా టెక్నాలజీ దిగ్గజ సంస్థలు పొదుపు చర్యలు పాటిస్తున్నాయి. గూగుల్, అమెజాన్ సహా బిగ్ టెక్ కంపెనీలు? పొదుపు చర్యల్లో భాగంగా మరిన్ని ఉద్యోగాలు తొలగించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాయి. మరోవైపు.. ప్రపంచవ్యాప్తంగా పెరిగిన టెక్నాలజీ మానవులకు కొత్త కొత్త ఇబ్బందులను తెస్తోంది. టెక్ రంగంలో ఇటీవల ఏఐ విప్లవాన్ని సృష్టిస్తుంది. ఉద్యోగులు రోజుల తరబడి చేసే పనిని? ఏఐ ద్వారా క్షణాల్లో చేసే అవకాశం లభిస్తుంది. కాబట్టి ఏఐ ఇంకా వృద్ధిలోకి వస్తే ఉద్యోగాల కోత ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మొత్తానికి.. ఐటీ ఉద్యోగాలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న యువతకు ప్రస్తుత పరిస్థితులు నిరాశ కలిగిస్తున్నాయి. దిగ్గజ కంపెనీలు ఉద్యోగాలపై కోత విధిస్తుండటంతో.. యువత భవిష్యత్తు ఆందోళనకరంగా మారింది.

# గొప్ప స్ఫూర్తి ప్రదాత,ఆదర్శమూర్తి రమాబాయి అంబెడ్కర్

### -నేడు ఆమె జయంతి



రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబెద్కర్. ఈమె ఫిబ్రవరి 7న,1898 లో జన్మించింది. మాత రమాబాయి ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపమయ్యారు. రమాభాయి బాబా సాహెబ్ ను గుర్తించినంతగా తన స్వంత జాతి ప్రజలు బాబా సాహెబ్ విజయాలకు కారణమైన రామబాయిని గుర్తించలేదనే చెప్పాలి. తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ ని ఒక మేను పర్వతంగా తాను నిలబెట్టింది. డాక్టర్ అంబేద్కర్ గారి ఒకొక్క మెట్టు వెనుక రమాబాయి అమ్మ పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయలున్నాయి. బాబా సాహెబ్ ఇదంతా గుర్తించారు. ఆమెకు గుర్తుగా 1941 ఆయన వ్రాసిన 'థాట్స్ ఆన్ పాకిస్తాన్' పుస్తకాన్ని అంకితమిచ్చారు. అతి తొందరగా "నా "అనుకునే వారిని పోగొట్టుకున్న రమాబాయితో బాబా సాహెబ్ వివాహం 1906 లో బైకుల్లా మార్కెట్ లో జరిగింది అప్పుడు బాబా సాహెబ్ కి పద్నాలుగు ఏళ్ళు, రమాబాయికి తొమ్మిది ఏళ్ళు. అతి చిన్నవయసులోనే వివాహం జరగడం వలన రమాబాయి చదువుకు దూరం అయ్యింది. బాబా సాహేబ్ తనకు చదువు చెప్పేంచాలని ప్రయత్నం చేయడం జరిగింది, ఈ ప్రయత్నంలో ఆమె కొద్దిగా వార్త పత్రికల హెడ్ లైన్ లు చదవవలగడం నేర్చుకుంది. తన పెళ్లి తరువాత బాబా సాహెబ్ మెట్రిక్యులేషన్ పాస్ అయ్యారు. డాక్టర్ అంబెద్కర్ కు ఎల్లవేళలా తోడుంటూ ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ జీవనం సాగించడం జరిగింది. ఉన్నత చదువులకు బరోడా రాజు ప్రోద్బలం తో బాబా సాహెబ్ లండన్ వెళ్లడం జరిగింది. ఆ సమయంలో ఇంటి బాధ్యతలు రమాబాయి ఒక్కరే నెరవేర్చుకున్నారు. బాబా సాహెబ్ ఉన్నత చదువులకోసం తాను ఎన్నో బాధలను అనుభవించింది. ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడకలు చేసి అమ్మేవారు ఆ డబ్బులతో ఇల్లు గడిచేలా చూడటమే కాకుండా అందులో కొంత డబ్బు డాక్టర్ అంబెడ్కర్ కి పంపించేవారు. ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా హక్కులు అణగారిన వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అనడంలో సందేహం లేదు. ఈ విషయాలు స్వయంగా డాక్టర్ అంబెద్కర్ గారు 3 ఫిబ్రవరి 1928 న బహిష్కృత భారత్ పక్ష పత్రికలో తన సంపాదకీయంలో రాశారు. ఒకొక్కరుగా తన బిడ్డలు రాలి పోతున్నా మొక్కవోని ధైర్యం రమాబాయి సొంతం, ఎంతటి బాధనైన తన గుండెల్లోనే దాచుకుని బాబా సాహెబ్ కి ధైర్యాన్నీ నూరిపోసేవారు. 1907 నుండి మొదలయిన బాబా సాహెబ్ చదువు ప్రస్థానం 1953 ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ తో ముగిసింది. ఇవి సాధించటానికి వాళ్ళు ఇద్దరూ కారణమే, ఈ ప్రతీ చదువు వెనుక రమాబాయి త్యాగం ఉంది. బాబా సాహెబ్ లండన్ కి వెళ్తున్నపుడు రమాబాయి గర్భవతిగా ఉంది. రమాబాయి అమ్మ యొక్క కుమారుడు 'రమేష్' చనిపోయారు, 'గంగాదర్' చనిపోయారు, ఒక్కగానొక్క ఆడ కూతురు 'ఇందు' చనిపోయారు, చివరివారు బాబా సాహెబ్ కి అత్యంత ఇష్టుడు చిన్నవాడు అయినా 'రాజ్ రతన్' కూడా చనిపోయాడు, యశ్వంత్ అంబేద్కర్ ఒక్కరే మిగిలాడు. బాబా సాహెబ్ జీవితం అంటే పోరాటం ఆ పోరాటంలో తనతో పాటు రమాబాయి అమ్మకూడా తన వంతు పనిచేసింది. రమాబాయికి చదువు విషయంలో బాబా సాహెబ్ ని చూసి గర్వపడేది. అసమాన ఆయన ప్రతిభను చూసి నివ్వెర పోయేది. సమానత్వం కోసం ఆయన పడుతున్న తపనకు చలించిపోయేది. ఇదంతా చేస్తూ ఆయన ఆరోగ్యనీ కాపాడుకోలేక పోతున్నారు అంటూ అనుక్షణం తపన పడేది. రమాబాయి అమ్మ అంటే త్యాగనీ, రమాబాయి అమ్మ అంటే ఒక పోరాటం, చివరకు 1935 మే 27న ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మరణించిన తర్వాత అంబేద్కర్ కన్నీరుమున్నీరుగా విలపించారు. చివరకు సన్యాసం తీసుకోవాలని భావించారు. ఎంతోమంది మిత్రులు నచ్చచెప్పి అంబేద్కర్‌ని మామూలు మనిషిగా మార్చారు. ఈవిధంగా కటికదారి ద్ర్యంలో జీవితం కొనసాగించిన రమాబాయి ఏ రకమైన ప్రలోభాలనూ తన దరిదాపుల్లోకి రానివ్వలేదు. తన భర్త బారిష్టరైనా ఆమె పిడకలు వేసి సంసారాన్ని నడిపించారు. ఆమె ఇవన్నీ చూస్తూ కేవలం తన బాధ్యతలను నెరవేరు స్తున్నానని అనుకున్నాను. కాని తనకు తెలియకుండానే ఆత్మగౌం వంతో, మానసిక నిబ్బరంతో జీవిం చారు. ప్రపంచమే థావి అయిన అంబేద్కర్ జీవన గమనంలో రహదారిగా మారారు. ఇలాంటి ధన్యజీవి రమాబాయి అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం.

## మహా జాతరలో చీమ చిటుక్కుమన్నా తెలిసిపోతుంది.. పోలిసుల ఆధీనంలో మేడారం

మేడారం మహా జాతరకు సమయం ఆసన్నమైంది.. జనమంతా ఆ వన దేవతల సన్నిధి వైపు అడుగులు వేస్తున్నారు. మినీ కుంభమేళాగా నాలుగు రోజుల జాతరకు కోటి యాభై లక్షల మంది భక్తులు తరలివస్తారని అధికార యంత్రాంగం అంచనాలు వేస్తున్నారు.కానీ ఈసారి కోటి యాభై లక్షల మంది భక్తులు తరలివస్తారని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ మహా జాతర నిర్వహణలో పోలీస్ పాత్రే అత్యంత కీలకం. అందుకు తగిన ఏర్పాట్లలో పోలీస్ యంత్రాంగం నిమగ్నమైంది. జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గత జాతర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మల్టీ జోన్ ఐజీ తరుణ్ జోషి ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా శభరీష్ నేతృత్వంలో ఈసారి




పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.మహా జాతరకు తరలివచ్చే భక్తులకు అత్యంత కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అనువణువు నిఘా నేత్రలతో కనిపెట్టేందుకు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. ఇప్పటికే 500 సీసీ కెమెరాలతో భారీ కమాండ్ కంట్రోల్ రూమ్ సెట్అప్ చేశారు..14 వేల మంది పోలీసులతో జాతర బందోబస్తుకు సర్వం సిద్ధం చేశారు. ఇందులో వెయ్యి మంది మహిళా పోలీసులు జాతర విధుల్లో పాల్గొంటున్నారు.సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ కెమెరాలను కూడా ఆపరేట్ చేస్తున్నారు. మొత్తం ఐదు రహదారులలో డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. ఆ డ్రోన్ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు కలిగినా, ఇమిడియట్‌గా పోలీసులు స్పందించేలా చర్యలు చేపడుతున్నారు. ప్రశాంతం అధ్యాత్మిక వాతావరణంలో మహా జాతర సాగేలా పూర్తిస్థాయిలో సన్నాహాలు చేస్తున్నారు.ముఖ్యంగా గద్దెల ప్రాంతంలో తోపులాట ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. క్యూలైన్‌లో తోపులాట జరుగుతుంటాయి. చాలామంది స్పృహతప్పి పడి పోతుంటారు. కొబ్బరి చిప్పలు తగిలి గాయాల పాలవుతమతుంటారు. అలాగే సందట్లో సడేమియాలాగా, చైన్ స్నాచింగ్స్, దొంగతనాలు కూడా ఎక్కువగా ఇక్కడే జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇక్కడ ఎక్కువగా డ్రోన్ కెమెరాలను ఆపరేట్ చేస్తున్నారు. అనువణువు పర్యవేక్షించేలా చర్యలు చేపట్టారు.ఇదిలావుండగా, ములుగు ఏజెన్సీలో మావోయిస్టు యాక్షన్ టీం కూడా సంచరిస్తుందనే సమాచారం పోలీసు నిఘా వర్గాల గుర్తించాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టులపై కూడా పోలీసులు డేగకన్ను పెట్టారు. పోలీస్ నిఘా వర్గాలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా సంచరించడంతోపాటు డ్రోన్ కెమెరాలతో పహారా కాస్తున్నారు. ఇక ఈసారి జాతరను పోలీసులు వారి ఆధీనంలో తీసుకున్నారు.

## సీబీఎస్‌ఈ హాల్ టిక్కెట్లు విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6,సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచింది. సంబంధిత పాఠశాలల యాజమాన్యాలు వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. యూజర్ ఐడీ, పాస్‌వర్డ్, ఇతర వివరాలను నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. విద్యార్థులు తమ అడ్మిట్ కార్డులను సంబంధిత పాఠశాలల నుంచి పొందవచ్చు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు, ప్రైవేటు విద్యార్థుల అడ్మిట్ కార్డులను కూడా సీబీఎస్ఈ విడుదల చేసింది.

హాల్‌టికెట్లు ఇలా డౌన్‌లోడ్ చేసుకోండి..

?హాల్‌టికెట్ల కోసం విద్యార్థులు మొదట అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి.- ఇఎబవ.ణనీల.తిని.

? అక్కడ హోంపేజీలో కనిపించే 'ఓజీతిని లివఎబతిబివ' టాబ్ మీద క్లిక్ చేయాలి.

? క్లిక్ చేయగానే వచ్చే పేజీలో సీబీఎస్ఈ క్లాస్-10, 12 పరీక్షల హాల్‌టికెట్లకు సంబంధించిన లింక్ మీద క్లిక్ చేయాలి.

?విద్యార్థులు తమ వివరాలు నమోదుచేయగానే పరీక్ష హాల్‌టికెట్లు కంప్యూటర్ స్క్రీన్ మీద కనిపిస్తాయి.

? హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ప్రింట్ తీసుకుని పరీక్షల సమయంలో వెంటతీసుకెళ్లాలి.

సీబీఎస్సీ బోర్డ్ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 15 మార్చి 13 వరకు పదోతరగతి పరీక్షలు, ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు 12వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ప్రైవేటుగా పరీక్ష రాస్తున్న వారి అడ్మిట్ కార్డులను విడుదల చేశారు.కాగా, పరీక్షకు పరీక్షకు మధ్య గ్యాప్ ఇవ్వడంతోపాటు జేఈఈ మెయిన్ వంటి పోటీ పరీక్షల తేదీలను దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్‌ను రూపొందించారు. సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షలకు సంబంధించి, ఫిబ్రవరి 16న జరగాల్సిన రిటైల్ పేపర్‌ను ఫిబ్రవరి 28కి మార్చారు. మార్చి 4, 5 తేదీల్లో జరగాల్సిన టిబెటన్, ఫ్రెంచ్ పరీక్షలను ముందుకు తీసుకొచ్చారు. ఫిబ్రవరి 20న ఫ్రెంచ్, ఫిబ్రవరి 23న టిబెటన్ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షలకు సంబంధించి కేవలం ఫ్యాషన్ స్టడీస్ సబ్జెక్టు పరీక్ష తేదీ మాత్రమే మారింది. మార్చి 11న జరగాల్సిన ఈ పరీక్షను మార్చి 21కి మార్చారు. పదోతరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13 వరకు; 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 10.30గంటలకు మొదలవుతాయని సీబీఎస్ఈ బోర్డు తెలిపింది.జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో, అంతర్జాతీయ ఒలింపియాడ్‌లలో పాల్గొంటూ సీబీఎస్ఈ10, 12 తరగతుల పరీక్షలు రాయలేని విద్యార్థుల కోసం సీబీఎస్ఈ బోర్డు ప్రత్యేక పరీక్షలను నిర్వహించాలని కూడా కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. అయితే ఇది కేవలం రాతపరీక్షలకు మాత్రమే వర్తిస్తుంది. కంపార్ట్‌మెంట్, ప్రాక్టికల్స్‌కు ప్రత్యేకంగా పరీక్షలను మాత్రం అందరితో కలిపే రాయాల్సి ఉంటుంది. క్రీడలు, ఎడ్యుకేషన్ పోటీల్లో పాల్గొనేలా యువతను ప్రోత్సహించేందుకే విద్యాశాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు ఇక ఏడాదికి రెండుసార్లు..

సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్షల విధానంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(అవనిబితీజీశ్రీ ఃనీజీతీట ూట ూవఇనీనిటజీతీఎ ఇటబీఇజీబితినీని) కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం (2024-25) నుంచి ఏడాదిలో రెండుసార్లు బోర్డు పరీక్షలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే పరీక్షలను రెండుసార్లు రాయాలా లేదా ఎప్పటిలా ఒకేసారి రాయాలా అనేది విద్యార్థుల ఇష్టమని స్పష్టం చేసింది. ఇది పూర్తిగా ఐచ్ఛికం. విద్యార్థులు రెండు సార్లు తప్పనిసరిగా రాయాలన్న నిర్బంధమేమీ లేదని తెలిపింది.

## ఇక ఒక్క మసీదును కూడా వదులుకోం: అసదుద్దీన్ ఓవైసీ



హైదరాబాద్: ఇక నుంచి ముస్లింలు ఒక్క మసీదును కూడా హిందువుల కోసం వదులుకోరు అని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీఅన్నారు. వారణాసిలోని జ్ఞానవాపి మసీదు కేసును దృష్టిలో పెట్టుకుని అసద్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ రాష్ట్రపతి భవన్‌ను రేపటి నుంచి తొవ్వడం ప్రారంభిస్తే, దాని కింద ఏదో ఒకటి దొరుకుతుందని, జ్ఞానవాపిలో వందల ఏండ్ల నుంచి నమాజ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బాబ్రీ మసీదు కేసుతో పోలిస్తే జ్ఞానవాపి వివాదం భిన్నమైందన్నారు. అయోధ్యలో రామమందిరం ఉన్న వద్ద గతంలో ముస్లింలు ప్రార్థనలు చేయలేదన్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జ్ఞానవాపి కేసులో న్యాయ పోరాటం చేస్తామని, ఈ కేసు ఎన్నటికీ ముగిసిపోదన్నారు. తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లు, టైటిల్లను కోర్టుకు అందజేస్తామన్నారు. ప్రధాని మోదీపై భారతీయ ముస్లింలు విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. ఒకే ఒక్క ఐడియాలజీ కోసం ప్రధాని మోదీ తన రాజ్యాంగ విధుల్ని వినియోగిస్తున్నారని ఆరోపించారు.

## పసిఫిక్ తుపాను కారణంగా కాలిఫోర్నియా అతలాకుతలం..

### ముగ్గురు మృతి



అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రాన్ని శక్తిమంతమైన పసిఫిక్ తుపాను అతలాకుతలం చేస్తోంది. ఈ తుపాను కారణంగా కాలిఫోర్నియా రాష్ట్రంలోని పలు నగరాల్లో కుంభవృష్టి కురిసింది. ఈ వర్షాలకు నదులు పొంగి పొర్లుతుండటంతో వరదలు పోటెత్తాయి. వరదలకు తోడు బలమైన గాలులు కూడా వీస్తున్నాయి. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించి పోయింది. పలుచోట్ల భారీగా బురద పోటెత్తింది. వాహనాలు బురద నీటిలో చిక్కుకుపోయాయి. బలమైన గాలులకు చాలా చోట్ల చెట్లు నేలకూలాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి.భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలోని ఎనిమిది కౌంటీల్లో అత్యవసర పరిస్థితిని విధించారు. రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలకు విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చాలా చోట్ల వీధుల్లోకి బురద కొట్టుకొచ్చింది. పలు చోట్ల రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వరదల కారణంగా దెబ్బతిన్న పసిఫిక్ తీర హైవేను అధికారులు మూసివేశారు. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో రాష్ట్రంలోని దక్షిణాన ఉన్న పర్వతప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ప్రభుత్వం కోరింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించింది.శాన్ ఫ్రాన్సిస్కో దాని పరిసర ప్రాంతాల్లో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. చెట్లు విరిగిపడి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. లాస్ ఏంజెల్స్ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి. అక్కడ గత 150 ఏళ్లలో నమోదైన అత్యధిక వర్షపాతాల్లో ఇది మొదటి ఐదు స్థానాల్లో ఉంది. ఇక్కడ గత రెండు రోజుల్లో 10 అంగుళాల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. మంగళవారం కూడా అక్కడ భారీ వర్షాలు, వరదలు సంభవించే ప్రమాదం ఉందని స్థానిక వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మరోవైపు ఇదే తుపాను లాస్‌వేగాస్, నెవాడ ప్రాంతాల్లో భారీ హిమపాతానికి కారణమైంది. కాలిఫోర్నియా, అరిజోనా, నెవాడాల్లో 3.5 కోట్ల మంది ప్రస్తుతం వరద ముప్పులో ఉన్నారు. సుమారు 2,90,000 గృహాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. కుంభవృష్టి కారణంగా వేల సంఖ్యలో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడుతోంది.

## గద్దర్ మా వాడే...

### క్రెడిట్ పాట్లలో గులాబీ దళం

అదిలాబాద్, ఫిబ్రవరి 6, )ప్రజా యుద్ధనౌక గద్దర్‌ను గుర్తిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆయనకు సంగారెడ్డి జిల్లాలోని తెల్లాపూర్‌లో విగ్రహ ఏర్పాటుకు భూమి కేటాయించిన సంగతి తెలిసిందే. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నంది అవార్డులకు గద్దర్ పేరు పెడుతామని ప్రకటించారు. ఈ క్రమంలోనే గద్దర్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ క్రెడిట్ తీసుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. దీంతో గద్దర్ మా వాడే అంటూ క్రెడిట్ పాలిటిక్స్‌కు తెరలేపినట్లు కన్పిస్తుంది.గద్దర్ చనిపోక ముందు గత సీఎం కేసీఆర్‌ను కలిసేందకు రెండు సార్లు ప్రయత్నించారని, అయిన కేసీఆర్ పర్మిషన్ ఇవ్వకుండా 3 గంటలు ప్రగతి భవన్ గేటు ముందు ఎండలోనే కూర్చోబెట్టి అవమా నించారని ఆరోపణలు వచ్చాయి. మరోవైపు గద్దర్‌కు కాంగ్రెస్ పార్టీ అప్పటి నుంచి సన్నిహితంగానే ఉంది. గద్దర్ చనిపోయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ కుటుంబానికి అండగా నిలిచారు. అప్పటి ప్రభుత్వం సైతం గద్దర్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం గద్దర్ కూతురుకు టీ కాంగ్రెస్ టికెట్ కూడా కేటాయిం చింది.ప్రగతి భవన్ ముందు ఎండలో కూర్చోబెట్టి ఘటన ఆరోపణలు.. ఆ మచ్చను తొలగించుకునేందుకు తాజాగా బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మాజీ సీఎం కేసీఆర్ గద్దర్ మంచి మిత్రులని కేసీఆర్ మొదటిసారిగా సీఎం అయినప్పటి వీడియోలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోస్ట్ చేశాయి.

# సినిమా తీరు

## రవితేజ 'ఈగల్'.. టికెట్ రేట్లు ఎంతంటే?



స్టార్ హీరోల సినిమాలు రిలీజ్ అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో టికెట్ రేట్లు పెరుగుతాయనే విషయం తెలిసిందే. అగ్ర హీరోలతో భారీ బడ్జెట్ సినిమాలు తీసే నిర్మాతలు రిలీజ్ టైం లో టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఇరు ప్రభుత్వాలని కోరడం.. ప్రభుత్వాలు కూడా అందుకు అంగీకరించడం చూస్తూనే ఉన్నాం. అయితే ఈ టికెట్ రేట్ల పెంపు సామాన్య ఆడియన్స్ కి ఇబ్బందిని కలిగిస్తుంది. అంత రేటు పెట్టి సినిమా చూడకుండా కొంతమంది ఆడియన్స్ థియేటర్స్ కూడా వెళ్ళని పరిస్థితి ఇటీవల కాలంలో కనిపిస్తూనే ఉంది. అయితే మాస్ మహారాజా రవితేజ మాత్రం తన కొత్త సినిమా విషయంలో ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.


రవితేజ హీరోగా నటిస్తున్న 'ఈగల్' మూవీ ఈ ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే.ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. మరో మూడు రోజుల్లో రిలీజ్ కాబోతున్న ఈ మూవీ తెలంగాణలో సాధారణ టికెట్ రేట్లతోనే ఉండబోతున్నట్లు సమాచారం. సింగిల్ స్క్రీన్స్ లో రూ.150 వరకు, మల్టీప్లెక్స్ లలో రూ.200గా ఈగల్ మూవీ టికెట్ రేట్స్ అందుబాటులో ఉండనున్నాయి. అందరికీ అందుబాటులో ఉండేలా సినిమాకి సాధారణ టికెట్ రేట్ నే ఫిక్స్ చేశారు. ఈగల్ సినిమాకి ఇది ప్లస్ అయ్యే అవకాశం ఉంది. దానికి తోడు ఈ వీకెండ్ మరి పెద్ద సినిమా రిలీజ్ లేకపోవడంతో ఈగల్ కంటెంట్ ఆడియన్స్ కి ఏ మాత్రం క్లిక్కయినా హౌస్ ఫుల్స్ అయ్యే ఛాన్స్ ఉంది. నిజానికి ఈగల్ సినిమా కోసం నిర్మాతలు భారీగానే ఖర్చు చేశారు. అలా అని టికెట్ రేట్లు పెంచకుండా సాధారణ టికెట్ రేట్స్ తోనే ఆడియన్స్ అందరూ థియేటర్లో సినిమాని చూసే వీలు కల్పించడం విశేషమనే చెప్పాలి. కాగా ఈగల్ సినిమాని కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేశారు. డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమాలో రవితేజ సరసన అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్ హీరోయిన్స్ గా నటించారు. సీనియర్ నటి మధుబాల, నవదీప్, అవసరాల శ్రీనివాస్, కోలీవుడ్ యాక్టర్ వినయ్ రాయ్ కీలక పాత్రలు పోషించారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

## ఫ్యామిలీ స్టార్.. ఆయనపైనే భారమంతా!



రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ ఖుషి వంటి మ్యూజిక్ హిట్ తర్వాత ఇప్పుడు ఫ్యామిలీ స్టార్ చిత్రంలో నటిస్తున్నారు. తనకు గీతా గోవిందం వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందించిన పరశురామ్ తో మరోసారి చేతులు కలిపారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం.. సమ్మర్ కానుకగా రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఐరనే వంచాలా ఏంటి అంటూ విలన్లకు విజయ్ చూపించిన ఇన్నోసెంట్ యాటిట్యూడ్ ఆకట్టుకుంది. చివరకు వైఫ్ దగ్గర స్ట్రక్ అయిపోయినట్టుగా సాగే గ్లింప్స్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. గీతా గోవిందం తర్వాత విజయ్- పరశురామ్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ చిత్రంపై ఓ వర్గంలో భారీ అంచనాలు ఉన్నాయి. కానీ పరశురామ్ లాస్ట్ సినిమా సర్కారు వారి పాట సూపర్ హిట్ కాకపోవడంతో కొందరు సినిమాపై హోప్స్ తగ్గించుకున్నారు. దీంతో మూవీ యూనిట్.. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా మ్యూజికల్ ప్రమోషన్లు స్టార్ చేసింది. నంద నందనా సాంగ్ ప్రోమోను తాజాగా మేకర్స్ రిలీజ్ చేయగా.. సినీ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ మరోసారి హృదయాన్ని హత్తుకునే ట్యూన్ ఇచ్చారని ఈ ప్రోమోను చూస్తే అర్థమవుతోంది. ఈ పూర్తి సాంగ్ రేపు రిలీజ్ కానుండగా... సినిమాపై మంచి బజ్ క్రియేట్ కానున్నట్లు తెలుస్తోంది. హీరో హీరోయిన్లు విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ ప్రోమోలో కనిపించగా.. ఈ పాటను సిద్ధ్ శ్రీరామ్ పాడారని టీమ్ వెల్లడించింది. అనంత్ శ్రీరామ్ లిరిక్స్ రాసినట్లు తెలిపింది. ఇక విజయ్ గీతా గోవిందం (2018) సినిమాలో ఇంకేం.. ఇంకేం కావాలే పాట ఏ స్థాయిలో హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గోపీ సుందర్ స్వరపరిచిన ఆ పాటను కూడా సిద్ధ్ శ్రీరామ్ ఆలపించారు. అనంత్ శ్రీరామే లిరిక్స్ అందించారు. అయితే ఫ్యామిలీ స్టార్ లోని నంద నందనా పాటకు అదే కాంబో రిపీట్ అవుతోంది. గోపీ సుందర్ బాణీలు కట్టిన ఈ నంద నందనా సాంగ్ మరి ఏ రేంజ్ లో ఆకట్టుకుంటుందో చూడాలి. మొత్తానికి ఈ సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ చేసే భారం.. డైరెక్టర్ పరశురామ్ కన్నా మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ పైనే పడిందన్న మాట.

## చలి నుండి రక్షణకు



శీతాకాలంలో చాలు శరీరం మానసికంగా, శారీరకంగా తీవ్రంగా ప్రభావితమవుతుంది. సరైన సంరక్షణ లేకపోతే చర్మం, శరోజాలు, గోళ్లు అనారోగ్యానికి గురవుతాయి. ఫలితంగా ముఖంలో వయసు ఛాయలు కనిపిస్తాయి. చలికాలంలో వెచ్చటి సూర్యకిరణాలు మనసుకు ఆనందంగా ఉంటాయి. అలాగని సూర్యరశ్మి నేరుగా చర్మానికి తాకకుండా జాగ్రత్తపడాలి. లేదంటే చర్మంపై ఈ కిరణాల ప్రభావంపడి చర్మం పొడిబారినట్లుగా మారిపోతుంది. నల్లని మచ్చలు ఏర్పడతాయి.సన్‌స్క్రీన్‌లోషన్ వేసవిలో మాత్రమే కాదు చలికాలంలోనూ అవసరమే. బయటికి వెళ్లినపుడు ముఖానికి, చర్మానికి రాసుకోవడం మంచిది. ఇది సూర్యకిరణాల ప్రభావం పడుండా చర్మాన్ని కాపాడుతుంది. ఎండ తీవ్రతతో సంబంధం లేకుండా రాసుకోవాలి. ఒత్తిడి మనల్ని ఎంతగా చిత్తు చేస్తుందో తెలియని విషయం కాదు. దీని నుంచి వీలైనంత దూరంగా ఉండేలా చూసుకోవాలి. లేదంటే చర్మం కాంతిహీనంగా మారుతుంది.యుక్తవయసులోనే వయసు పైబడినట్లు కనిపిస్తారు. ఒత్తిడికి కారణాలను తెలుసుకుని కౌన్సిలింగ్ తీసుకోవడం, స్నేహితులతో మాట్లాడటం, ఆత్మీయులతో సమస్యలను చర్చించడం, పుస్తక పఠనం, చిత్రలేఖనం వంటి అభిరుచులను పెంపొందిం చుకోవడం చేయాలి. కుటుంబంతో వీలైనంత ఎక్కువ సమయం గడిపితే ఒత్తిడికి దూరంగా ఉ ండవచ్చు.మంచు, కాలుష్యం కలగసిన స్మాగ్ చర్మంపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఈ కాలుష్యం కారణంగా చర్మం ముడతలు పడిపోవడం, జుట్టు పొడిబారడం, ముఖంపై వృద్ధాప్యఛాయలు కనిపించడం, పిగ్మెంటేషన్‌కు గురికావడం వంటివి ఉంటాయి. దీన్నుంచి రక్షించుకోవాలంటే చర్మకణాల్లోకి మురికి వెళ్లకుండా జాగ్రత్తపడాలి. ఇందుకు నాణ్యమైన క్లెన్సింగ్ ఉత్పత్తులను ఉపయోగిస్తే మంచిది.శీతాకాలం జీవక్రియల వేగం తక్కువగా ఉంటుంది. దాంతో ఒకలాంటి నైరాశ్యం ఆవరిస్తుంది. అందుకే శరీరాన్ని చురుగ్గా ఉ ంచి, నిరోధకశక్తిని పెంచే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా తాజా పండ్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. వీటిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. ఈ కాలంలో కలిగే అలర్జీలకు దూరంగా ఉంచుతాయి.ఎండవల్ల దుష్ప్రభావాలు మనపై పడకుండా చర్మాన్ని కాపాడతాయి. చర్మం పొడి బారకుండా చేసే శక్తి తాజా పండ్లకు ఉంటుంది. రోజు ఆహారంలో మూడు రకాల పండ్లు ఉండేలా చూసు కుంటే మంచిది. చలి కాలం నీళ్లు ఎక్కువగా తాగ లేక పోతాము. అయినా సరే మంచినీళ్లు తాగాల్సిందే.

## ఉన్నత ఉద్యోగానికి ఫెలోషిప్స్

పేద విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నవారికి నాణ్యమైన విద్య అందించడానికి టీచ్‌ఫర్ ఇండియా కృషి చేస్తోంది. విద్య ద్వారా సమాజంలో మార్పులు తీసుకురావడం ఈ ఫెలోషిప్ లక్ష్యం. వ్యవధి రెండేళ్లు. బోధనపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైనవారు రెండు నుంచి పదోతరగతి విద్యార్థులకు ఆసక్తి ఉన్న సబ్జెక్టుల్లో బోధించాలి.ముంబయి, పుణె, ఢిల్లీ, హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నైల్లోని కొన్ని పాఠశాలల్లో ఈ సేవలు అందుతున్నాయి. ప్రతినెలా రూ.20,412 హెచ్‌ఆర్ఏ చెల్లిస్తారు. వ్యవధి తర్వాత పలు బహుళజాతి కంపెనీల్లో అవకాశాలు లభిస్తున్నాయి.ఎంపిక విధానం: దరఖాస్తు చేసుకున్న వారికి ఆన్‌లైన్‌లో గంట వ్యవధితో పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఎంపికైతే ఫోన్ ఇంటర్వ్యూ 30 నిమిషాల పాటు ఉంటుంది. ఈ దశను దాటిన వారిని అసెస్‌మెంట్ సెంటర్‌కు ఆహ్వానిస్తారు. 5 నిమిషాలు బోధించాలి. గ్రూప్ డిస్కషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్ యాక్టివిటీ నిర్వహిస్తారు. అనంతరం గంటపాటు ముఖాముఖి ఉంటుంది. అన్ని దశల్లోరూ సంతృప్తికరంగా ఉంటే ఫెలోషిప్‌లోకి తీసుకుంటారు.యంగ్ ఇండియా ఫెలోషిప్‌లు:వీటిని అశోకా యూనివర్సిటీ అందిస్తోంది. ఈ సంస్థ హరియాణలోని సోనాపేట్‌లో ఉంది. లిబరల్ ఆర్ట్స్ చదువుల్లో దేశంలో పేరున్న వాటిలో ఇదొకటి. యంగ్ ఇండియా ఫెలోషిప్‌లో చేరినవారు కోర్సు అనంతరం తాము కోరుకున్న విభాగం (డిసిప్లిన్) నుంచి పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ప్రోగ్రామ్ ఇన్ లిబరల్ స్టడీస్ డిగ్రీ అందుకోవచ్చు.

## రష్మిక రెమ్యునరేషన్ లెక్క.. ఆ రేంజ్ లో ఉందా?

అందానికే మరో అందం....



సౌత్ సినీ ఇండస్ట్రీలో ఫుల్ పాపులారిటీ సంపాదించుకున్న హీరోయిన్లలో రష్మిక మందన్న ఒకరు. అంతేకాదు ఇండస్ట్రీలోనే హైయెస్ట్ రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్లలో ఒకరు కూడా. చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన అతి తక్కువ సమయంలో అందరినీ ఆకట్టుకుంది. కన్నడ, తెలుగు చిత్రాలలో కెరీర్ రాణించిన రష్మిక.. కొద్దికాలంలోనే తమిళం, బాలీవుడ్‌లో భారీ విజయాన్ని సాధించింది.అల్లు అర్జున్ పుష్పతో నేషనల్ క్రష్ గా మారిపోయిన రష్మిక.. చేతి నిండా సినిమాలతో బిజీగా ఉంది. యానిమల్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేసిన ఈ బ్యూటీ.. ప్రస్తుతం తెలుగులో పుష్ప-2లో నటిస్తోంది. ఈ సినిమాతోపాటు రెయిన్ బో, గర్ల్ ఫ్రెండ్ చిత్రాల్లో కూడా యాక్ట్ చెస్తోంది. బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్ చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఈ బ్యూటీకి నేషనల్ లెవెల్ లో ఫ్యాన్స్ ఉన్న విషయం తెలిసిందే.యానిమల్ సినిమా కోసం రష్మిక.. భారీ మొత్తంలో రెమ్యునరేషన్ తీసుకుందని అప్పట్లో టాక్ వినిపించింది. ఇక లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్ గర్ల్ ఫ్రెండ్ మూవీకి గాను రూ.3 కోట్లు అందుకుందట. తాజాగా ఈ బ్యూటీ రెమ్యునరేషన్ భారీగా పెంచేసిందట. ఓ తెలుగు ప్రాజెక్ట్ కు రూ.4 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తోందట. ప్రస్తుతం ఈ విషయం సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.అయితే హీరోయిన్లు ఇంత భారీ మొత్తంలో రెమ్యునరేషన్ ను డిమాండ్ చేస్తే.. టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఇబ్బందులు ఎదుర్కొంటుందని సినీ పండితులు చెబుతున్నారు. రష్మికకు ఫుల్ పాపులారిటీ ఉన్నా.. కాస్త రెమ్యునరేషన్ ను తగ్గించుకోవాలని అంటున్నారు. బాలీవుడ్ కన్నా టాలీవుడ్ మేకర్స్ తక్కువ బడ్జెట్ తో సినిమాలు తీస్తారని, హీరోయిన్లు సహకరించాలని అంటున్నారు.ఇక సినిమాలే కాకుండా అందరి హీరోయిన్ల లానే.. బ్రాండ్ ప్రమోషన్లు కూడా చేస్తోంది రష్మిక. మోడలింగ్ ద్వారా కూడా డబ్బు సంపాదిస్తోంది. గతేడాది వచ్చిన ఓ నివేదిక ప్రకారం.. రష్మిక నెలకు రూ.70 లక్షలకు పైగా సంపాదిస్తోందట. మొత్తం ఆమె నికర ఆస్తి విలువ రూ.65 కోట్లు ఉంటుందట. మొత్తానికి రష్మిక అటు సినిమాల్లో, ఇటు సంపాదనలో తగ్గేదేలే అన్నట్లు దూసుకుపోతోంది.




## మళ్లీ రాజుకుంటోన్న ముంబై కెప్టెన్సీ వివాదం..

### అతనిపై రోహిత్ భార్య సంచలన కామెంట్స్

ఐపీఎల్ 2024 టోర్నీ కోసం క్రికెట్ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు . మార్చి 22న ఈ ధనాధాన్ లీగ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయి నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతున్నట్లు సమాచారం.కాగా ఐపీఎల్ టోర్నీకి ముందు ముంబై, గుజరాత్ ఫ్రాంచైజీల్లో భారీ మార్పులు జరిగాయి. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ట్రేడ్ విండో ద్వారా ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. అంతేకాదు రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించి హార్దిక్ పాండ్యాకు బాధ్యతలు అప్పగించింది. దీంతో చాలా రోజుల పాటు ఈ విషయంపై రాద్ధాంతం నడిచింది. ముంబై ఇండియన్స్ యాజమాన్యం కూడా చాలా వివరణ ఇచ్చింది. తాజాగా ఒక పోడ్‌కాస్ట్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ, ముంబై ఇండియన్స్ ప్రధాన కోచ్ మార్క్ బౌచర్ ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పుపై కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక్కడి వరకు బాగానే ఉంది కానీ మార్క్ బౌచర్ ఇంటర్వ్యూపై రోహిత్ సతీమణి స్పందించడం చర్చకు దారి తీసింది. మార్క్ బౌచర్ మాటల్లో చాలా తప్పులు ఉ న్నాయంటూ రితిక సోషల్ మీడియాలో కామెంట్ చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ వివాదం మరోసారి తెర మీదకు వచ్చింది.స్మాష్ స్పోర్ట్స్ ఇంక్‌లో, మార్క్ బౌచర్ ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ గురించి మాట్లాడాడు. హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తే రోహిత్ శర్మ మరింత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయగలడని చెప్పాడు. అలాగే టీమ్ ఇండియా బాధ్యత కూడా రోహిత్‌పై ఉందని, అందుకే ఈ ఒత్తిడిని తప్పించేందుకు హిట్ మ్యాన్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించామని, అతని స్థానంలో పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పగించామని బౌచర్ వెల్లడించాడు. అయితే ఈ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూపై రితికా సంచలన కామెంట్లు చేసింది. పాడ్‌కాస్ట్ పేజీలో.. వీడియో కింద 'ఇందులో చాలా విషయాలు తప్పు' అని రోహిత్ భార్య రితిక కామెంట్ చేసింది. దీనిని బట్టి చూస్తే.. హార్దిక్ పాండ్యను కెప్టెన్సీ అప్పగించే విషయంలో రోహిత్‌కు ఎలాంటి ముందస్తు సమాచారం లేదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.




## విండీస్‌పై ఆసీస్ బ్యాటర్ల విధ్వంసం.. 6.5 ఓవర్లలోనే వన్డే ఖేల్ ఖతం

వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా బ్యాటర్లు ప్రతాపం చూపించారు. మూడో వన్డేలో కేవలం 6.5 ఓవర్లలోనే విండీస్ విధించిన లక్ష్యాన్ని ఛేదించి సత్తా చాటారు. కాగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు వెస్టిండీస్ ఆసీస్ పర్యటనకు వెళ్లింది.ఇందులో భాగంగా టెస్టు సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకున్న కరేబియన్ జట్టు.. వన్డేల్లో మాత్రం కంగారూల చేతిలో చిత్తుగా ఓడింది. తొలి రెండు వన్డేల్లో వరుసగా 8 వికెట్లు.. 81 పరుగులతో పరాజయం పాలైన షాయి హోప్ బృందం.. తాజాగా ఆఖరి మ్యాచ్‌లోనూ ఓడి వైట్‌వాష్‌కు గురైంది.కాన్‌బెర్రా వేదికగా మనుకా ఓవల్ మైదానంలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన పా రెండేసి వికెట్లు పడగొట్టారు. సీన్ అబాట్‌కు ఒక వికెట్ దక్కింది.ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆతిథ్య ఆసీస్‌కు ఓపెనర్లు జేక్ ఫ్రాసెర్ మెక్‌గర్క్, జోష్ ఇంగ్లిస్ అదిరిపోయే ఆరంభం అందించారు. ఆకాశమే హద్దుగా చెలరేగుతూ విండీస్ బౌలింగ్‌లో పరుగుల విధ్వంసం సృష్టించారు.జేక్ 18 బంతుల్లోనే ఐదు ఫోర్లు, మూడు సిక్స్‌లతో 41 రన్స్ చేయగా.. ఇంగ్లిస్ 16 బంతుల్లో 35 పరుగులు(నాటౌట్) సాధించాడు. ఇక జేక్ జోరుకు అల్జారీ జోసెఫ్ బ్రేకులు వేయగా.. వన్‌డౌన్ బ్యాటర్ ఆరోన్ హార్డీ(2)ని ఒషానే థామస్ పెవిలియన్‌కు పంపాడు.ఈ క్రమంలో ఇంగ్లిస్‌కు జతైన కెప్టెన్ స్టీవ్ స్మిత్(6- నాటౌట్) గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ నేపథ్యంలో 6.5 ఓవర్లలోనే 87 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి.. 8 వికెట్ల తేడాతో విజయం అందుకుంది. వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఇక ఆసీస్ బౌలర్ జేవియర్ బార్ట్‌లెట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.